ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 26.01.2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ వ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు, సాంస్కృతిక ప్రదర్శనలు, పోలీసు దళాల కవాతులు, కొత్త పథకాల ప్రారంభోత్సవాలతో శోభాయమానంగా జరిగాయి.
2. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణపేట జిల్లాలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పథకాలను ప్రారంభించారు.
3. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొదటి విడత నగదు ఈ అర్ధరాత్రి లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తారు.
4. ఉప్పల్ భగాయత్ లేఅవుట్ లో ఓపెన్ ప్లాట్ల వేలం ద్వారా వచ్చే నిధులతో హైదరాబాద్ పాత నగరం మెట్రో రైల్ ప్రాజెక్టు చేపట్టాలని ప్రభుత్వం సంకల్పించింది.

------------------------

**DAY - GOVERNOR**

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఈరోజు తెలంగాణా వ్యాప్తంగా ఆనందోత్సాహాలతో, దేశభక్తి స్ఫూర్తితో జరుపుకున్నారు. త్రివర్ణ పతాకాలను

ఎగురవేసి స్వాతంత్ర యోధుల, రాజ్యాంగ నిర్మాతల సేవలను స్మరించుకున్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన ప్రధాన ఉత్సవంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఈ వేడుకలకు హాజరయ్యారు. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ... తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపేందుకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ అత్యున్నత విలువలను నిలబెట్టే భవిష్యత్ కు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. రాష్ట్రంలో ఈ ఏడాది రికార్డు స్థాయిలో కోటీ 59 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అయిందని చెప్పారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే సుమారు 25 లక్షల మందికి రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిందని, రైతు భరోసా పథకం కింద ఇచ్చే సహాయాన్ని ఎకరాకు 12 వేలకు పెంచడం జరిగిందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మొదలైన పథకాలతో మహిళా సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన ప్రస్తావించారు. గృహ జ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, ఇందిరా మహిళా శక్తి పథకం కింద ఆర్థిక సహాయం ద్వారా మహిళలను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడం, స్వయం స్వావలంబన కల్పించడం వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.

**NAIK/PTC**

------------------------

**AT HOME**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ సాయంత్రం రాజ్ భవన్ లో ఎట్ హోం ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, అధికారులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఈ విందులో పాల్గొన్నారు.

**DESK**

--------------------------

**CM-SCHEMES**

తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. నారాయణపేట జిల్లా కోస్గి మండలం చంద్రవంచలో ఈ రోజు ముఖ్యమంత్రి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు నాలుగు కొత్త పథకాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా 734 మందికి రైతు భరోసా చెక్కులను, ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్దిదారులకు 11.80 లక్షల రూపాయల చెక్కులను ముఖ్యమంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ...

-------------**బైట్**-----------

సమస్యలను పద్దతి ప్రకారం పరిష్కరిస్తూ ఇచ్చిన గ్యారంటీలను అమలు పరుస్తూ ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. రైతులకు ఉచిత కరెంట్,పంట రుణాల మాఫీ మొదట అమలు పరిచింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర హామీని సోనియా గాంధీ నిలబెట్టుకున్నారని గుర్తు చేశారు.

**PTC/MBNR**

----------------------------

**ADD CM-SCHEMES**

ఈ అర్ధరాత్రి నుంచే రైతుల ఖాతాల్లో రైతు భరోసా పథకం నిధులు జమ అవుతాయని ముఖ్యమంత్రి ప్రకటించారు. మొదటి విడతగా ఎకరాకు 6 వేల రూపాయలు ఇస్తున్నట్లు తెలిపారు. భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద మొదటి విడతగా 6 వేల రూపాయలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

**STNGR/MBNR**

----------------------------

**MINISTERS**

నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండలం పసుపుల గ్రామంలో మంత్రి జూపల్లి కృష్ణారావు నాలుగు కొత్త సంక్షేమ పథకాలను ప్రారంభించారు. అర్హులైన లబ్దిదారులకు ఆయన మంజూరు లేఖలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని 20 మండలాల్లో ఎంపిక చేసిన ఒక్కో గ్రామంలో ఈ పథకాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం నత్తల్లగూడెంలో పథకాలను ప్రారంభించారు. లబ్దిదారులకు పథకాల పత్రాలను అందించారు. సంగారెడ్డి జిల్లా ఆంథోల్ నియోజకవర్గంలో పుల్కల్ మండలం ఇసోజీపేటలో మంత్రి దామోదర రాజనర్సింహ్ కొత్త పథకాలను ప్రారంభించారు. లబ్దిదారులకు పథకాల మంజూరు లేఖలు పంపిణీ చేశారు.

**PTC’S**

------------------------

**METRO**

ఉప్పల్ భగాయత్ లేఅవుట్ లోని ఓపెన్ ప్లాట్ల వేలం ద్వారా నిధులు సమీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది. దీని వల్ల హైదరాబాద్ పాత నగర మెట్రో రైలు ప్రాజెక్టుకు ప్రయోజనం కలుగుతుంది. ఈ నిధులను మహాత్మా గాంధీ బస్ స్టేషన్ నుంచి చాంద్రాయణ్ గుట్ట వరకు నిర్మించే ఏడున్నర కిలో మీటర్ల మెట్రో కారిడార్ కు వినియోగిస్తారు. ఈ మార్గంలో ఉండే సుమారు 100 మత, వారసత్వ, సున్నిత నిర్మాణాలను పరిరక్షించేందుకు మెట్రో రైలు సంస్థ వినూత్న ఇంజనీరింగ్ పరిష్కారాలను అభివృద్ధి పరిచింది. మెట్రో అలైన్ మెంట్ వల్ల ఈ నిర్మాణాలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకుంటారు.

**DESK**

-----------------------------

**ACCIDENT**

వరంగల్ – ఖమ్మం జాతీయ రహదారిపై ఈ రోజు లారీలోని స్తంబాలు రెండు ఆటోలపై పడిన ప్రమాదంలో ఐదుగురు మరణించారు. మరో ఇద్దరు గాయపడ్డారు. ఈ ఉదయం ఇనుప స్తంబాల లోడ్ తో వెలుతున్న లారీలో నుంచి ఆటోలపై తీగలు పడడంతో ఈ ప్రమాదం జరిగింది. ఆ సమయంలో ఆటోల్లో ఏడుగురు ప్రయాణిస్తున్నారు. మృతులు మధ్యప్రదేశ్ లోని బోఫాల్ జిల్లా లలితా నగర్ కు చెందిన వారని పోలీసులు తెలిపారు.

**PTC/WGL**

-------------------------------

**DAY HIGH COURT**

రాజ్యాంగాన్ని రూపొందించడంలో మన మహానీయులు చేసిన గణనీయమైన కృషి గణతంత్ర దినోత్సవం సందర్భంలో స్మరణీయమని రాష్ట్ర హైకోర్టు ప్రదాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ అన్నారు, గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని హైకోర్టు ఆవరణలో జాతీయ పతకాన్ని ఆవిష్కరించి ప్రసంగిస్తూ..రాజ్యాంగ విలువలను పరిరక్షించుకోవలసిన ఆవశ్యకతను వివరించారు.

**MSL**

---------------------------

**G H M C**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాల లబ్దిదారులను గుర్తించేందుకు ఫిబ్రవరి మొదటి వారంలో వార్డుల వారీగా గ్రామ సభలు నిర్వహిస్తామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి తెలిపారు.

**PTC-HYD**

-----------------------------------

**HYDRA**

ప్రజల మెప్పు పొందేలాగా పని చేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తమ సంస్థ ఉద్యోగులను కోరారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా హైడ్రా కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

**DESK**

-----------------------------

**CM-STATUE**

యూజీసీ మార్గదర్శకాల ముసాయిదా రాజ్యాంగంపై దాడిగానే పరిగణిస్తున్నామని, వాటిని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉప సంహరించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ విషయంలో దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడుతున్నామని, సంఘటితంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో ఈ రోజు డాక్టర్ బీఆర్ బేద్కర్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

**MSL**

--------------------



**DAY – HIGH COURT**

Chief Justice of Telangana High Court, Justice Sujay Paul, emphasized the significant efforts made by the framers of the Constitution in crafting this foundational document on the occasion of India’s 75th Republic Day. During a ceremony held in the High Court premises, he unveiled the national flag and

addressed attendees about the importance of upholding and protecting the Constitution. Justice Paul highlighted the challenges posed by pending cases, they have successfully reduced the backlog of cases from 231,000 to 229,000 over the past year. He stated that Telangana ranks first in the country for resolving cases through Lok Adalat. He also shared that Mee seva centres have been established in various courts to enhance accessibility for litigants and that free Wi-Fi has been made available at the High Court. 10

MSL

**CM-SCHEMES:**

Chief Minister Revanth Reddy stated that efforts are being made continuously to fulfill the aspirations of the people of Telangana. The Chief Minister today launched four new welfare schemes – Rythu Bharosa, Indiramma Athmeeya Bharosa, Ration Cards, and the Indiramma Housing Scheme – at Chandravancha village in Kosgi Mandal of Narayanapet district.On this occasion, a total of 734 beneficiaries were given Rythu Bharosa cheques, and cheques worth ₹11.80 crores were distributed under the Indiramma Housing Scheme. Speaking at the event, Revanth Reddy mentioned that the state government is systematically addressing the issues surrounding Telangana and moving forward by implementing the guarantees given.He recalled that it was the Congress government that first implemented free electricity for farmers and the farm loan waiver scheme. Revanth reiterated that his government is accountable to the people and noted that Sonia Gandhi fulfilled the promise of granting Telangana, which he acknowledged on this occasion. 13 PTC/MBNR

**A CCIDENT :** Five people lost their lives and two others were seriously injured when iron poles fell from a lorry onto two autorickshaws near Mamnuru on the Warangal-Khammam National Highway today. The mishap occurred due to the snapping of wires that were securing the iron poles, police said. The autorickshaws were carrying seven passengers at the cime of the accident. The deceased were identified as residents of Lalith Nagar in the Bhopal district of Madhya Pradesh.

**REGIONAL NEWS EVENING BULLETIN DATED 26th JANUARY 2025**
**ALL INDIA RADIO : HYDERABAD**



**DAY-GOVERNOR:**

Telangana celebrated the 76th Republic Day with grandeur and pride, marked by vibrant cultural events, ceremonial parades, and the announcement of transformative initiatives. Addressing the gathering at the official celebrations held at Secunderabad Parade Grounds, Governor Jishnu Dev Varma reaffirmed Telangana's unwavering commitment to constitutional values, inclusivity, and progress. He said, in agriculture, Telangana has emerged as a national leader, achieving record paddy production of 1.59 crore tonnes during the 2024 rainy season. He also said that the government implemented several farmer-centric initiatives, including 2 lakh rupees crop loan waiver that benefited over 25 lakh farmers and enhanced financial assistance of 12,000 rupees per acre under the Rythu Bharosa scheme. The Governor lauded the state's initiatives for women's empowerment, particularly the Mahalakshmi Scheme, which enabled free bus travel for women. Additional measures included subsidized LPG cylinders, free electricity for families consuming up to 200 units, and financial assistance under the Indira Mahila Shakti initiative, which aims to foster entrepreneurship and self-reliance among women. The government's focus on employment was underscored by the recruitment of over 55,000 youth into government jobs in the past year, alongside reforms to the Telangana State Public Service Commission to ensure transparent recruitment processes. The Governor further said that, enhanced nutrition support for students in government hostels further demonstrated the government's commitment to improving education and well- being for underprivileged communities. He stated that the expansion of the metro rail network and the Musi River Rejuvenation Project emphasized ecological balance

and improved urban living conditions. Renewable energy initiatives, including the allocation of a 1,000 MW solar power project to women's Self-Help Groups (SHGs), highlighted the state's commitment to sustainability and women's economic empowerment. The Governor also highlighted Telangana's efforts to preserve and promote its cultural heritage. He praised the unveiling of the Telangana Talli statue and the declaration of "Jaya Jayahe Telangana Janani Jaya Ketana" as the state's official song. 29 NAIK/PTC

T & U:58

**REGIONAL NEWS EVENING BULLETIN DATED 26th JANUARY 2025**
**ALL INDIA RADIO : HYDERABAD**
**JNR:BSR PAGE NO. 03.**

**ADD DAY-GOVERNOR :**

Governor reaffirmed Telangana's commitment to liberty, equality and justice, urging citizens to unite in transforming the state into a beacon of progress and inclusivity for the nation. Prominent attendees included Chief Minister A Revanth Reddy, Ministers, legislators, senior defence and civil officials, and their families, DGP Jitender, and Chief Secretary Santhi Kumari. The parade featured contingents from the army, armed police, NCC, scouts and guides, and police and army bands. 06

NAIK/PTC

**CM – STATUE:**

Telangana Chief Minister Revanth Reddy said, he would see the draft UGC guidelines as an attack on Constitution and demanded that the Centre withdraw them. Reddy, who said he is speaking to Chief Ministers of other southern states over the issue, vowed to put up a collective fight. He unveiled a statue of Ambedkar at the BR Ambedkar Open University in Hyderabad today. He alleged that Centre was trying to take away the existence of universities from the state in the name of UGC amendments. The Centre is proposing to appoint vice

chancellors of Telangana universities from Delhi but how would those in Delhi be aware of the realities in the state, he said. He further said that there is a big cultural attack and conspiracy behind seeking to have control on universities in the State. He also expressed strong dissatisfaction over the Centre allegedly ignoring the state government's recommendations in selection of Padma awards.

12 MSL

**METRO :**

The Metro Rail project in the Old City of Hyderabad is gaining momentum as the Telangana government plans to generate funds through the auctioning of open plots in the Uppal Bhagayat Layout. The funds that will be raised by auctioning the plots will be used to fund land acquisition for the 7.5 km Metro corridor from Mahatma Gandhi Bus Station (MGBS) to Chandrayangutta. In order to protect over 100 heritage, religious, and sensitive structures along the proposed Metro Rail route, Hyderabad Metro Rail Limited (HMRL) has developed innovative engineering solutions. These measures aim to ensure the Metro Rail's alignment avoids impacting these structures. 08 T & U:84 DESK



**G H MC :**

GHMC Commissioner Ilambarthi stated that ward-wise gram sabhas will be organized in the Greater Hyderabad limits during the first week of February to distribute ration cards and Indiramma houses to eligible beneficiaries. On the occasion of Republic Day, Commissioner Ilambarthi hoisted the national flag at the GHMC headquarters along with Mayor Gadwal Vijayalakshmi and Deputy Mayor Mothe Srilatha Shobhan Reddy. 05 PTC-HYD

**ADD CM-SCHEMES :**

The Chief Minister announced that the funds under the ‘Rythu Bharosa’ scheme would be credited to farmers’ accounts as soon as the clock strikes midnight tonight. As part of the first instalment, 6,000 rupees per acre will be deposited into the farmers’ accounts. Under the ‘Indiramma Athmeeya Bharosa’ scheme, 6,000 rupees will be credited as the first instalment to landless agricultural-dependent families. 05 94

STRINGER/ MBNGR

**MINISTERS**:

Minister Jupally Krishna Rao launched four new welfare schemes in Pasupula village of Kodair Mandal, Nagarkurnool district. The Minister handed over sanction letters to the eligible beneficiaries. Speaking on the occasion, he stated that one village from each of the 20 revenue mandals in the district has been selected to ceremoniously launch these welfare schemes. Minister Uttam Kumar Reddy participated in the inauguration of welfare schemes at Nathallagudem village in Valigonda Mandal, Yadadri Bhuvanagiri district. The Minister handed over proceeding copies to the beneficiaries. Minister Damodar Raja Narasimha inaugurated new schemes at Isjipet village in Pulkal Mandal of Andole constituency, Sangareddy district. The Minister distributed sanction letters to the beneficiaries of schemes such as Rythu Bharosa, Indiramma Housing, Ration Cards and Indiramma Athmeeya Bharosa. 11

PTCs

**HYDRA** Hydra Commissioner Ranganath urged every officer in Hydra to work in a manner that earns the admiration of the public. On the occasion of Republic Day, he hoisted the national flag at the Hydra office. He emphasized that the year 2025 is crucial for Hydra, stating that the administration is committed to protecting lakes, government lands and lands earmarked for public needs. 05

DESK

T:110

**REGIONAL NEWS EVENING BULLETIN DATED 26th JANUARY 2025**

**KISHAN NBK :**

Union Minister Kishan Reddy congratulated renowned actor Nandamuri Balakrishna on being selected for the Padma Bhushan award. Kishan Reddy visited Balakrishna's residence in Hyderabad to personally convey his wishes. 03 DESK

**H E A D L I N E S**

01. Telangana celebrated the 76th Republic Day with grandeur and pride, marked by vibrant cultural events, ceremonial parades and the announcement of transformative initiatives.

02.Chief Minister Revanth Reddy today launched four new welfare schemes – Rytu Bharosa, Indiramma Athmeeya Bharosa, Indiramma Housing and Ration Cards in Narayanpet district.

03. The first instalment under Rytu Bharosa and Indiramma Athmeeya Bharosa will be credited to the accounts of the beneficiaries after mid-night today.

04. The Metro Rail project in the Old City of Hyderabad is gaining momentum as the Telangana government plans to generate funds through the auctioning of open plots in the Uppal Bhagayat Layout.

**O R D E R**

DAY-GOVERNOR → ADD DAY-GOVERNOR→ AT HOME →
CM-SCHEMES → ADD CM SCHEMES →MINISTERS →
/////BREAK//// → METRO →HIGH COURT →

HYDRAA → G H M C →CM-STATUE →

ACCIDENT → KISHAN-NBK →

AND OTHER ITEMS ( IF ANY) →



**AT HOME** :

On the occasion of Republic Day, Governor Jishnu Dev Varma hosted the "At Home" event this evening at the Raj Bhavan in Hyderabad. Chief Minister Revanth Reddy, ministers, officials, and prominent personalities attended the event.

03 DESK